# ప్రణవ పద్మాకరం

శ్రీ ప్రణవపీఠం
ఏలూరు

డిసెంబర్ 2024



# ప్రణవ పద్మాకరం

శ్రీ ప్రణవ పీఠం వారి అంతర్జాల ఆధ్యాత్మిక మాస పత్రిక

ఏలూరు

డిసెంబర్ , 2024

సంపుటి-3

సంచిక-12


## విషయ సూచిక


| | | |
|---|---|---|
| 01 | సంపాదకీయం | బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ |
| 02 | శ్రీ గణేశ పురాణం | శ్రీమతి పాలగుమ్మి శ్రీవిద్య |
| 03 | శ్రీ వేంకటేశ్వర రహస్యం | శ్రీమతి నిడుముక్కల శ్రీకరి |
| 04 | పురాణంలో మహిళలు | శ్రీ ప్రణవపీఠం శిష్యబృందం |
| 05 | ఐశ్వర్యయోగం | బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ |
| 06 | ఋషిచరిత్ర | శ్రీ ప్రణవపీఠం శిష్యబృందం |
| 07 | కాశీ కథలు | శ్రీ ప్రణవపీఠం శిష్యబృందం |
| 08 | స్తోత్రమాలిక | బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ |
| 09 | గురుదేవుల జీవన కవనము | శ్రీ ప్రణవపీఠం శిష్యబృందం |


శ్రీ మహాగణాధిపతయే నమః    శ్రీ గురుభ్యోనమః    శ్రీ మాత్రే నమః

పూజ్య గురుదేవులు బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గారి ప్రవచనముల కొఱకు, శ్రీ ప్రణవపీఠం సమాచారము కొఱకు క్రింద ఇవ్వబడిన వెబ్సైటు ను సందర్శించగలరు.

**https://srivaddipartipadmakar.org**


© All copyrights are reserved with Sri Pranava Peetam, Eluru.





యజ్ఞముల ద్వారా, అగ్నికార్యముల ద్వారా పరమాత్మతో మనలను అనుసంధానం చేస్తాడు పంచభూతదివ్యస్వరూపుడు అగ్నిభగవానుడు.ఆ అగ్నిభగవానుని ద్వారా వశిష్ఠునికి చెప్పబడి వేదవ్యాసునిచే లోకానికి అందించబడినది ఈ అగ్నిపురాణం. సంక్షిప్తంగా నవాహ (౯ రోజుల) పారాయణమునకు వీలుగా అభినవశుక, ప్రవచననిధి పూజ్య గురుదేవులు బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గారు, వారి దివ్యాశీస్సులతో తమ శిష్యులచే సంకలం చేయించిన ఈ గ్రంధాన్ని భక్తిశ్రద్ధలతో పారాయణ చేసినవారికి సమస్త వాస్తుదోషాలు, శత్రుపీడలు తొలగి, భయంకర కష్టాల్లోంచి బయటపడతారు. పుష్కరంలో స్నానం చేసి నూరు కపిలగోవులను దానం చేసిన మహాఫలితం పొందుతారు.

పూజ్య గురుదేవులు అందించిన పుస్తకముల కొఱకు:

https://shop.srivaddipartipadmakar.org


శ్రీ ప్రణవపీఠం

सत्यं वद - धर्मं चर

ఏలూరు

# ప్రణవ పద్మాకరం

శ్రీ ప్రణవపీఠం వారి మాస పత్రిక

ఏలూరు


## సంపాదకీయం

## మాసానాం మార్గశీర్షోఽహమ్



'మాసానాం మార్గశీర్షోఽహమ్'అని శ్రీకృష్ణభగవానుడు భగవద్గీతలో ఉపదేశించాడు., మార్గశీర్షం అంటే మార్గాలలో శ్రేష్టమైనదనీ, ఉపయోగకరమైనదని అర్థం. ' ముక్తికి మార్గం... మార్గశిరం,శ్రీమన్నారాయణుడి ఆరాధనతోపాటు పలు పర్వదినాల సమాహారం మార్గశిర మాసం. మహావిష్ణువునకు ఎంతో ప్రీతికరమైన ఈ మాసంలో చేసే లక్ష్మీపూజలూ, `ఉండే ఉపవాసాలతో సకల శుభాలు కలుగుతాయి. కార్తికేయుడు, కాలభైరవుడు, దత్తాత్రేయుడుతో పాటూ భగవద్గీత అవతరించిన మాసం కూడా ఇదే కావడం విశేషం. ఉత్తరాయణ ప్రారంభమునకు ముందు, దక్షిణాయనానికి చివర వచ్చే 'ధనుర్మాసం'- 'సంవత్సరానికి తెల్లవారుజాము'లాంటిది. 'ధనువు' అంటే యోగశాస్త్ర పరిభాషలో "వెన్నెముక'. అంటే ఇది ఒక యోగసాధన, ధ్యానమే ధనుర్మాసవ్రతం, విష్ణుచిత్తుని పుత్రిక 'అండాళ్'ధనుర్మాసవ్రతాన్ని ఆచరించింది.. తమిళంలో 'కోడై' అనే పేరుపొందిన ఈ తల్లి వైకుంఠములోని శ్రీనీళాదేవియే 'గోదాదేవి'. ఈ నెల రోజులూ గోదాదేవి పాడిన పాటలే 30 పాశురాలుగా 'తిరుప్పావై' దివ్యప్రబంధంగా ప్రసిద్ధం. ధనుర్మాసం ఆచరించే 30 రోజులూ గోదాదేవి బ్రాహ్మీముహూర్తంలో నిదురలేచి, తోటి స్నేహితురాండ్రను నిదురలేపుతూ, అందరితో కలసి స్నానమాడి, కృష్ణకీర్తనతో, కృష్ణధ్యానంతో సాగించిన వ్రతమే 'తిరుప్పావై' (శ్రీవ్రతం). మనలోని భక్తిభావాలను, సాత్త్విక ప్రవృత్తులను జాగృతం చేయడమే ఈ వ్రత పరమార్థం..

సర్వమానవాళికి వ్యక్తిత్వ వికాసాన్ని బోధించే తరగని గని 'గీత', స్వయంగా శ్రీకృష్ణుని ముఖం నుండి వెలువడిన 'గీత' మార్గశిర శుద్ధ ఏకాదశినాడే వెలుగు చూసిందని ఆర్యోక్తి. అందుకే మార్గశిర శుద్ధ ఏకాదశికి 'గీతాజయంతి' అని పేరు. ఈ రోజున భగవద్గీతను పారాయణం చేయడం లేదా అందులోని కొన్ని శ్లోకాలను కంఠస్థము చేసి వాటిలోని సారాన్ని గ్రహించాలి. అప్పుడు జీవితం ఫలవంతం అవుతుంది.

త్రిమూర్త్యాత్మకుడు, అత్రి-అనసూయల పుత్రుడైనటువంటి మహానుభావుడు శ్రీదత్తాత్రేయుడు అవతరించిన పుణ్యతిథి ఈ మాసంలోనే వచ్చింది. కేవలం స్మరణ మాత్రాన ప్రసన్నుడయ్యే ఆర్తత్రాణపరాయణుడు, భక్తసులభుడు, దత్తజయంతినాడు దత్తనామస్మరణ చేయడం సత్ఫలితాలనిస్తుంది. ఈ మాసంలో చేసే దానాలు మరింత ఫలితం ఇస్తాయి.

సత్సంగ సభ్యులు మార్గశిర మాసం లో వచ్చే పండుగల, పర్వదినాల వైశిష్ట్యాన్ని, ప్రాశస్త్యాన్ని గ్రహించి, అనువైన వాటిని సాధన చేసి ఆచరించాలని,తరించాలని అనేక మంగళాశాసనాలు చేస్తున్నాను.....

ప్రణవ పద్మాకరం
శ్రీ ప్రణవపీఠం వారి మాస పత్రిక
ఏలూరు

# శ్రీ గణేశ పురాణం




"శివుడంటే ఎవరు? సగుణ నిర్గుణస్వరూపుడు. భక్తులను అనుగ్రహించడానికి ఆయన రూపం ధరించాడు తప్ప, లేకుంటే ఆయనకు రూపం ఎక్కడిది? నిష్కర్ముడు, రూపరహితుడు, సర్వవ్యాపకుడు, అనంతుడు అయిన శివునికి నిద్ర ఏమిటి? యోగమేమిటి? శివుడు సత్యం, పరబ్రహ్మం, జ్యోతిస్స్వరూపం అని వేదశాస్త్రాలు ఘోషిస్తున్నాయి. సనాతనుడు, స్వేచ్ఛామయుడు, దయాసముద్రుడు, దీనబంధువు, మునీశ్వరుడు, ఆత్మారాముడు, పూర్ణకాముడు, వ్యక్తావ్యక్తుడు, పరాత్పరుడు, పురాణపురుషుడు, బ్రహ్మకంటె పరాత్పరుడు, సృష్టికర్తలకు సృష్టికర్త, ఈశానుడు, సర్వమంగళమంగళుడు, సర్వమంగళాలకు కారకుడు, అన్ని రకాల శుభాలను లోకాలకు అందించేవాడు, శాంతుడు, సర్వైశ్వర్యప్రదాత, భక్తులకు వరాలిచ్చేవాడు, తొందరగా సంతోషించేవాడు, ప్రసన్నమైన ముఖం కలవాడు, శరణు అన్నంతమాత్రాన కనికరించి భక్తులకు వరాలను ప్రసాదించే మహానుభావుడు, భక్తసులభుడు, నా పరమగురువు అయిన ఆ పరమాత్ముని చూడవలసిందే"

ఇలా పరశురాముడు భక్తితో ఉద్రేకంతో పలకగా విన్న గణేశుడు చిఱునవ్వు నవ్వి, మృధుమధురంగా పరశురామునితో ఇలా పలికాడు — సోదరా! నీవు చెప్పిన వన్నీ సత్యాలే. అయినా ధర్మం వేరు. ధర్మసూక్ష్మం వేరు. కనుక శివాజ్ఞ తీసుకొనే లోనికి వెళ్ళాలి అనేది కైలాస నియమం. గురువులను ఏకాంతంగా ఉన్నప్పుడు, కాపలా వారి అనుమతి లేనిదే దర్శించడం నిషిద్ధం. గణపతి సౌమ్యంగా పలికినప్పటికీ, శత్రుసంహారాల వల్ల రజోగుణం ఇంకా తగ్గని భృగురాముడు కోపించి కఠినంగా గణేశునితో ఇలా పలికాడు — ఎందుకీ ధర్మసూక్ష్మాలు? ఈ నీతి సూత్రాలు ఇంకెవ్వరికైనా చెప్పు. ఈ మాటలు నీవే తప్ప నా గురువైన హరునివి కావు. శివుడెప్పుడూ ఇలా మాట్లాడడు. కామాదివికారాలకు దూరుడైన శంకరుని దర్శించడానికి విధినిషేధాలు లేవు. అగ్నికి వేడి బాధ ఉండదు. మంచునకు చల్లదనం వల్ల బాధ ఉండదు. భయానికి భయం ఉండదు. మృత్యువునకు మృత్యుభయమేమిటి? లోకేశ్వరునికి కాపలా ఏమిటి? నియమాలేమిటి? నన్నులోనికి వెళ్ళనియ్యి. అడ్డుతప్పుకో

...ఇంకా ఉంది

# శ్రీ వేంకటేశ్వర రహస్యము

## దానాలు – ఫలితాలు



భూమిపై ఎన్ని ధూళికణాలు ఉన్నాయో, ఎన్ని నీటి చుక్కలు ఉన్నాయో, ఆకాశంలో ఎన్ని నక్షత్రాలున్నాయో అన్ని ఆవులను దానం చేసాను. అనగా అసంఖ్యాకంగా గోదానం చేసాను. అనేక యజ్ఞాలూ చేసాను. అసంఖ్యాకంగా ఇష్టాపూర్తాలను కూడా చేసాను.(ఇష్టము అనగా అగ్నిహోత్రంతో చేసే కర్మలు. పూర్తము అనగా దిగుడు బావి తవ్వించడం, నూతులు తవ్వించడం, చెఱువులు తవ్వించడం, తోటలు పెంచడం, దేవాలయాలు నిర్మించడం, అన్నదానం చేయడం.) ఇక దానాలను కూడా లెక్కలేకుండా చేసాను. కర్మానుష్ఠానం చేసాను. ఇన్ని చేసినా నాకు ఈ దుర్గతి కలిగింది. స్వర్గాది ఊర్ధ్వలోకాలు రాలేదు. మూడు సార్లు చాతక పక్షిగా జన్మించాను. ఒకసారి గ్రద్దగా పుట్టాను. ఏడు జన్మలలో కుక్కగా పుట్టాను. చివరకు ఇలా బల్లిగా, ఈ శ్రుతకీర్తి మహారాజుగారి ఇంటి గోడపై చేరాను. మిథిలాధిపతి శ్రుతకీర్తి మహాత్ముడు. మీ కాళ్ళు కడిగి, ఆ నీళ్ళు తన శిరస్సున జల్లుకొని, ఇంటిపైకి కూడా జల్లాడు. మీ పాద పవిత్రామలతోయబిందువులు నాపై పడ్డాయి. నాకు వెంటనే పూర్వజన్మ జ్ఞానం కలిగింది. మహాత్మా! కేవలం పూర్వజన్మ జ్ఞానమే కాకుండా, నాకు రాబోయే జన్మలేమిటో కూడా తెలిసాయి.

శ్లో॥ గోధాజన్మాని భావ్యానీత్యష్టావింశతి మే ద్విజ!
దృశ్యంతే దైవదిష్టాని, బిభ్యతే జన్మభిః భృశమ్

(స్కాం.పు.వేం.మా.అ.16.శ్లో.28)

మహాత్మా! ఈ బల్లి జన్మ అయ్యాక ఇంకా ఇరవైఎనిమిది సార్లు దైవ యోగం వల్ల నాకు బల్లి జన్మ రాబోతున్నది. అన్ని సార్లు బల్లిగా పుట్టాలంటే నాకు చాలా భయంగా ఉంది. ఈ నీచ జన్మలు ఎత్తడానికి గల కారణం ఏమిటో తెలియడం లేదు. నీవు మహాత్ముడవు. నీ పాద జలం నాపై పడడంతోనే నాకు భూతభవిష్యత్ వర్తమానాలు తెలిసాయి. నన్ను ఉద్ధరించి పుణ్యం కట్టుకో! . హేమాంగుడు దీనంగా ప్రార్థించగా విన్న శ్రుతదేవుడు తన దివ్య విజ్ఞాన దృష్టితో — అతని దుర్గతులకు గల కారణాలను గ్రహించాడు. అతనితో ఇలా అన్నాడు — రాజా! నీ కులగురువైన వశిష్ఠుడు ఇచ్చిన సలహాని ధిక్కరించి ఇలా అధోగతుల పాలయ్యావు. గురువును మించిన దైవం లేదనే విషయం మరచిపోయావు. నీ గురువు నీకు జలదానం చెయ్యమని చెప్పాడు. కాని నీవు వినలేదు

....ఇంకా ఉంది

# పురాణం లో మహిళలు

## యశోద



**యశోద – వకుళ మాత:**

పురాణాల ప్రకారం, కలియుగంలో శ్రీ వేంకటేశ్వరుని తల్లిగా యశోద జన్మించింది. ద్వాపరయుగంలో శ్రీకృష్ణుని బాల్యపు ఆనందాలను యశోద అనుభవించింది. అయినప్పటికీ, ఆమె హృదయంలో ఒక కోరిక మాత్రమే మిగిలింది. అదేమిటంటే, శ్రీకృష్ణుడు ఎనిమిది సార్లు వివాహం చేసుకున్నప్పటికీ, యశోద తన కళ్ళతో ఒక్క వివాహాన్ని కూడా చూడలేకపోయింది. ఒక సాధారణ తల్లి లాగా, ఆమె తన కొడుకైన కృష్ణుడి వివాహాన్ని ప్రత్యక్షంగా చూసేందుకు ఎన్నో ఆశలు పెట్టుకుంది.శ్రీకృష్ణుడు యశోదకు ఈ కోరికను కలియుగంలో నెరవేర్చుతాడు. కలియుగంలో, పద్మావతిని పెళ్ళి చేసుకునే సమయంలో, శ్రీనివాసుడు తన వాగ్దానాన్ని నిలబెట్టుకుని, యశోదకు (కలియుగంలో వకుళ మాతగా పునర్జన్మ పొందిన ఆమె) ఈ వివాహాన్ని జరిపించే భాధ్యతను వరంగా ఇస్తాడు. ఈ విధంగా, ఆమె తన మాతృస్వభావాన్ని, ప్రేమను పరిపూర్ణంగా అనుభవించే అవకాశం పొందుతుంది.  హిందీ సాహిత్యంలో ప్రసిద్ధ కవులైన సురదాస్ మరియు మీరా. వారి రచనలలో శ్రీకృష్ణుని వర్ణించడం ద్వారా యశోద మాతను మన కళ్ళ ముందు నిలబెట్టారు. యశోద భక్తి, ప్రేమ, మరియు ఆమెతో శ్రీకృష్ణుడి అనుబంధం, ఈ రచనల్లో అపారంగా ప్రతిఫలిస్తుంది.

..ఇంకాఉంది

ప్రణవ పద్మాకరం
శ్రీ ప్రణవపీఠం వారి మాస పత్రిక
ఏలూరు

# ఐశ్వర్యయోగం

శ్రీ మహాగణాధిపతయేనమః | శ్రీ మాత్రేనమః | శ్రీ గురుభ్యోనమః

ఆరోగ్యమే ఐశ్వర్యంగా భావించి జీవించే భక్తజనావళికి ఈ ఐశ్వర్యయోగం అమృతకలశం. సద్భక్తుల హృదయాలలో చేరిన మాలిన్యాన్ని తొలగించడానికి, సకల ఆరోగ్యసంపదలు అందరికీ అందజేయడానికి, శ్రీ లలితాసహస్రనామాలనే కుసుమాలను ఐశ్వర్యయోగంగా మలచారు సద్గురువులు బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గారు. లలితా సహస్రనామాలు అందరికీ సుపరిచితమే కానీ, ఏ నామాన్ని పారాయణం చేస్తే, తమ జీవనగమనాన్ని మార్చుకోవచ్చో తెలియజేసేదే ఐశ్వర్యయోగం. సమస్త జనులకు ఇది దివ్య ఔషధము

## 338 . వేదజననీ – [ఓం ఐం హ్రీం శ్రీం వేదజనన్యై నమః]



అమ్మవారికి పరాశక్తి అని పేరు. జ్ఞానస్వరూపాలైన వేదాలు పరాశక్తి నుండే ఆవిర్భవించాయి. అందుకే అమ్మవారికి వేదమాత అని పేరు. అమ్మవారు విడిచిపెట్టే గాలే వేదములుగా మారాయని స్వయంగా వేదాలే చెప్పాయి. విరాట్ పురుషుని వల్ల వేదములు వచ్చినట్లుగా పురుష సూక్తం కూడా చెపుతున్నది. దేవీభాగవతం అచ్చులు, హల్లులు పుట్టడానికి మూలమైన కుండలినీశక్తి అమ్మవారే అని వర్ణించింది. తల్లులు చాలామంది ఉంటారుగాని, తానే జ్ఞానమయి. జ్ఞానాన్ని పంచిపెట్టే తల్లులు ఉండడం అరుదు. ఆ అరుదైన వారిలో సంపూర్ణజ్ఞానస్వరూపులు ఉండనే ఉండరు. వేదజనని అనగా సర్వజ్ఞానస్వరూపిణి సర్వజ్ఞానప్రదాత్రి అయినది కేవలం అమ్మవారే అని భావము.

### మంత్రప్రయోగవిధానం – ఫలితం

లోకంలో మందబుద్ధులు పుడుతూనే ఉంటారు. తక్కిన యుగాలకంటె కలియుగంలో అలసులు, మందబుద్ధులు పెరిగిపోతారని భాగవతం చెపుతున్నది. ఈ మధ్యకాలంలో పాశ్చాత్యదేశాలలో ఈ జబ్బు మరింత ఎక్కువయింది. దీనిని ఆంగ్లంలో Autism అంటారు. ఈ రోగం కల్గినవారు సరిగా మాట్లాడలేరు. బుద్ధి అదుపులో ఉండదు. వయస్సుకు తగ్గట్టుగా ప్రవర్తించరు. ఈ విధమైన బుద్ధి జాడ్యం నుండి బయట పడడానికి ఈ మంత్రాన్ని ప్రయోగించవచ్చును. ౨౦ దినముల పాటు ప్రతి దినము ఈ మంత్రాన్ని నూటఎనిమిది మారులకు తక్కువ కాకుండా జపం చేయాలి. అవకాశం కుదిరితే వెయ్యి సార్లు చేయడం మంచిది. అమ్మవారి పటము లేక విగ్రహము పూజామందిరంలో పెట్టుకొని ఎదురుగా కూర్చోవాలి. ఒక బిల్వపత్రం (మారేడు ఆకు), ఒక శమీపత్రం (జమ్మి ఆకు) అమ్మవారి పాదాల వద్ద ఉంచాలి. ఒక గ్లాసులో (పంచ పాత్రలో నీరు తీసికొని ఆ నీటిని కూడా అమ్మవారి పాదాల వద్ద ఉంచాలి. మందబుద్ధి కలిగిన వాని గోత్రనామాలు సంకల్పరూపంలో చెప్పి, ఆ తరువాత ఈ మంత్రాన్ని జపం చేయాలి. జపం అయ్యాక మారేడు ఆకు, జమ్మి ఆకులను అమ్మవారి దగ్గర ఉంచిన పంచపాత్రలో వేసి, కొంతసేపు నాననాక ఆకును, ఆ జలాన్ని మందబుద్ధి చేత త్రాగించాలి. ఆకును నమిలి మ్రింగించాలి. ఇలా ౨౦ దినాల పాటు చేస్తే సందేహంలేకుండా జీవులు, బుద్ధిమంతులవుతారు.

... మరొక నామార్థ వివరణ వచ్చే సంచికలో

ప్రణవ పద్మాకరం
శ్రీ ప్రణవపీఠం వారి మాస పత్రిక
ఏలూరు

# ఋషి చరిత్ర

## భృగు మహర్షి


భృగు మహర్షి కథ పురాణాలలో కనిపిస్తుంది. విష్ణుపురాణం, అగ్నిపురాణం, శ్రీమద్ భాగవతం, దేవీభాగవతం యొక్క నాల్గవ ఖండంలోని ఉన్న వర్ణనల ప్రకారం, భృగుమహర్షి బ్రహ్మ కుమారుడు, ఆయన కుమార్తె 'శ్రీ'కి శ్రీహరి విష్ణువుతో వివాహం జరిగింది. ఒకానొక సమయంలో దేవాసురుల మధ్య జరిగిన యుద్ధంలో, రాక్షస సేనలో మరణించిన సైనికులను యోగ శక్తులతో నిండిన మహర్షి భృగుని భార్య కీర్తి తన యోగబలం వలన వారిని తిరిగి బ్రతికించేది. దీంతో కోపోద్రిక్తుడైన శ్రీహరి తన సుదర్శన చక్రంతో శుక్రాచార్యుని తల్లి, భృగుమహర్షి భార్యయైన కీర్తి తలను నరికివేసాడు. తన భార్య హత్య గురించి తెలుసుకున్న మహర్షి భృగువు శ్రీమహావిష్ణువును స్త్రీ గర్భం నుండి మళ్లీ మళ్లీ పుట్టవలసి ఉంటుందని శపిస్తాడు. ఆ తరువాత, మహర్షి తన యోగబలంతో తన భార్య కీర్తిని బ్రతికించి గంగా తీరానికి వచ్చి తమసా నదిని సృష్టిస్తాడు.పద్మపురాణంలో గల ఒక కథననుసరించి మందర పర్వతంపై జరుగుతున్న యాగంలో, త్రిమూర్తులను పరీక్షించడానికి మహర్షి భృగువును న్యాయనిర్ణేతగా ఎంచుకున్నారు. శంకరుడిని పరీక్షించడానికి భృగుమహర్షి కైలాసానికి చేరుకున్నప్పుడు, ఆ సమయంలో పరమశివుడు తన భార్య పార్వతితో విహరిస్తునాడు. దీనితో శివగణాలు పరమశివుని కలవడానికి మహర్షిని అనుమతించలేదు, అంతేకాక, మహర్షిని అవమానించి కైలాసం నుండి పంపించారు. శివుడిని తమోగుణస్వరూపునిగా భావించి, భృగువు ఈ రోజు నుండి శివుడిని కేవలం లింగకారుని మాత్రమే పూజిస్తారని శపించాడు.అక్కడి నుండి భృగుమహర్షి తన తండ్రి గారి బ్రహ్మలోకానికి చేరుకున్నాడు. తన తల్లితండ్రులిద్దరూ కలిసి అక్కడ కూర్చున్నారు, తమ పుత్రుడే కదా! మనలను కలవడానికి వచ్చాడు అని అనుకుంటారు. మహర్షికి తగిన గౌరవం లభించకపోవడంతో కోపోద్రిక్తుడై బ్రహ్మదేవుని రజోగుగుణస్వరూపునిగా ప్రకటించాడు. బ్రహ్మదేవునికి గుడి ఉండదని, ఎక్కడా పూజించబడదని శపించాడు. ఆ తర్వాత భృగు ముని విష్ణులోకమైన వైకుంఠానికి వెళ్ళాడు. విష్ణుమూర్తి, క్షీరసాగరంలో విశ్రాంతి తీసుకుంటున్నాడు. అతని భార్య అతని పాదాలను నొక్కుతోంది. అక్కడ కూడా ఋషికి సముచిత గౌరవం లభించలేదు. కోపోద్రిక్తుడై భృగుమహర్షి తన పాదంతో విష్ణుమూర్తి వక్షఃస్థలంపై దాడి చేసాడు. అప్పుడు విష్ణువు భృగుమహర్షి కాలు పట్టుకుని నా కఠినమైన వక్షఃస్థలం వల్ల నీ కాలికి గాయమైందా! అని అడిగాడు. విష్ణువు భృగువు పాదంలో ఉన్న మూడవ కన్నును నాశనం చేసాడు. అది అతని అజ్ఞాన అహంకారానికి చిహ్నం. అది నాశనం అయిన వెంటనే, అతను తీవ్ర బాధతో తన తప్పిదం గురించి తెలుసుకున్నాడు, వెంటనే తనను క్షమించమని కోరాడు. విష్ణుమూర్తి క్షమించాడు. మహర్షి సంతోషించి విష్ణుమూర్తిని దేవతలలో సర్వశ్రేష్ఠుడిగా ప్రకటించాడు. భృగుమహర్షి యొక్క ఈ పరీక్షలతో కోపగించిన మరీచిమహర్షి , ధర్మారణ్యంలో తపస్సు చేసి, పాపాల నుండి విముక్తి కోసం గంగా తీరానికి వెళ్ళమని కోరాడు. ఈ విధంగా భృగుమహర్షి తన రెండవ భార్య పౌలమితో గంగా తీరానికి వచ్చాడు. ఇక్కడ గురుకులాన్ని తెరిచాడు, ఆనాటి ప్రజలకు వ్యవసాయం చేయడం తెలియదు. వారికి అడవిని బాగుచేసి వ్యవసాయం నేర్పించాడు. ఇక్కడే ఉంటూ జ్యోతిష్య గ్రంథం 'భృగు సంహిత'ను రచించాడు. తన జ్యోతిషశాస్త్ర లెక్కల ...

...ఇంకావుంది

★★★★★★

# కాశీ కథలు

## దివోదాసుని వృత్తాంతం



పిత్రీశ్వర లింగమునకు ఉత్తర దిక్కున శివలింగమును ఒకటి కపర్ది అను శివగణపుడు కపర్దీశ్వర లింగమును ప్రతిష్ఠ చేసేను.లింగమునకు ముందువైపు విమలతీర్థము అనే తీర్థమును కూడా త్రవ్వెను.ఈ లింగమును దర్శించి, ఈ తీర్థమును ముట్టుకుంటే చాలు మనిషి గొప్ప స్థితిని పొందుతాడు. ఈ తీర్థం గురించి గొప్ప కథ ఒకటి ఉన్నది.వాల్మీకి అను పేరు కలిగిన శివభక్తుడు కపర్దీశ్వర లింగమును ఆరాధిస్తూ ఉండేవాడు. అక్కడే జపతపములు చేస్తూ,తీర్థంలో స్నానం చేస్తూ,కపర్దీశ్వర లింగమును అర్చించేవాడు. ఆ సమయం మార్గశీర్ష మాసం వచ్చినది, ఈ మార్గశీర్ష మాసములో ఒకనాడు ఈ తీర్థమునందు మధ్యాహ్న సమయంలో స్నానం చేసెను.విభూతి ధారణ చేసినాడు, ఆ తర్వాత శివధ్యానం చేసి కపర్దీశ్వరుడిని యథాశక్తిగా ధ్యానించి, కపర్దీశ్వర లింగమునకు ప్రదక్షణ చేసి, గీతములు పాడి,నృత్యములు చేసి శివారాధన అయ్యాక తీర్థము వద్దకు వచ్చి కూర్చున్నాడు.వికృత రూపము,భయంకరాకారము అస్తిపంజరంము లాగా కనిపిస్తున్న ఒక పిశాచాన్ని చూసాడు.ఓ పిశాచమా ఎవరు నీవు ?ఎందుకు ఇచట ఉన్నావు ? అని అడిగాడు మా వంటి తాపసులను నీవు ఏమి చేయలేవు.నా గురించి భయం లేదు అందువల్ల అడుగుతున్నాను అన్నాడు.శివ నామములు జపించి, విభూతిని ధరించిన వారికి ఆ శివుడు రక్షగా ఉంటాడు, కావున నీవలన నాకు భయం లేదు నీ వృత్తాంతం ఏమిటో నాకు తెలియజేయి అని అన్నాడు.ఆ పిశాచము ఈ మునికి నమస్కరించి తన యొక్క కథను చెప్పడం ప్రారంభించింది గోదావరి తీరంలో ప్రతిష్ఠానము అనే దేశం ఉన్నది అక్కడ తీర్థములలో

...ఇంకాఉంది

ప్రణవ పద్మాకరం
శ్రీ ప్రణవపీఠం వారి మాస పత్రిక
ఏలూరు

# స్తోత్రమాలిక

## శ్రీ వేదస్తుతి (శ్రీ దేవీ భాగవతం)

ఫలశ్రుతి: వేదములు స్వయంగా అమ్మవారిని ఈ స్తోత్రంతో స్తుతించాయి. ఈ స్తోత్రాన్ని భక్తితో ఒక్కసారి అయినా విన్నా లేదా చదివినా వాళ్ళలో అమ్మవారు స్వయంగా ఉంటుందని, వారికి సర్వశుభాలు ఇస్తానని అమ్మవారి వరం ఇచ్చింది.

వేదా ఊచుః

నమో దేవి మహామాయే విశ్వోత్పత్తికరే శివే I

నిర్గుణే సర్వభూతేశి మాతః శంకరకామదే I 1 I

త్వం భూమిః సర్వభూతానాం ప్రాణః ప్రాణవతాం తథా I

ధీః శ్రీః కాంతిః క్షమా శాంతిః శ్రద్ధా మేధా ధృతిః స్మృతిః I ౨ I

త్వముద్గీథేఽర్ధమాత్రాసి గాయత్రీవ్యాహృతి స్తథా I

జయా చ విజయా ధాత్రీ లజ్జా కీర్తిః స్పృహా దయా I 3 I

త్వాం సంస్తుమోఽంబ భువనత్రయ సంవిధాన I

దక్షాం దయారసయుతాం జననీం జనానామ్ I 4 I

విద్యాం శివాం సకలలోకహితాం వరేణ్యాం I

వాగ్బీజ వాసనిపుణాం భవనాశకర్త్రీమ్ I 5 I

బ్రహ్మా హరః శౌరిసహస్రనేత్ర I

వాగ్వహ్నిసూర్యా భువనాధినాథాః I 6 I

తే త్వత్కృతాః సంతి తతో న ముఖ్యా I

మాతా యతస్త్వం స్థిరజంగమానామ్ I ౭ I

సకల భువనమేతత్ కర్తుకామా యదా త్వం I

సృజసి జనని దేవాన్ విష్ణురుద్రాజముఖ్యాన్ I 8 I

స్థితిలయజననం తైః కారయస్యేకరూపా I

న ఖలు తవ కథంచిద్దేవి సంసారలేశః I ౯ I

న తే రూపం వేత్తుం సకలభువనే కోఽపి నిపుణో I

న నామ్నాం సంఖ్యాం తే కథితుమిహ యోగ్యోఽస్తి పురుషః I 11


యదల్పం కీలాలం కలయితుమశక్తః స తు నరః I

కథం పారావారాకలనచతురః స్యాదృతమతిః I 1౨ I



## చతుర్వింశతిః అధ్యాయః

# గురుదేవుల జీవన కవనము



तार : शिक्षण
Gram : SHIKSHAN

फोन : 76758, 73260, 61667
Phones : 76758, 73260, 61667

**केंद्रीय हिंदी संस्थान • आगरा**

(मानव संसाधन विकास मंत्रालय, भारत सरकार)
CENTRAL INSTITUTE OF HINDI • AGRA
( Ministry of Human Resource Development, Govt. of India )

हिंदी संस्थान मार्ग
आगरा 282 005
Hindi Sansthan Marg
AGRA-282 005

**प्रशस्ति–पत्र**

तेलुगु, हिन्दी, संस्कृत आदि भाषाओं के प्रकाण्ड विद्वान, कवि, सरस पौराणिक तथा अष्टावधान और शतावधान के प्रसिद्ध कवि

**श्री वद्दिपर्ति पद्माकर जी**

के केन्द्रीय हिन्दी संस्थान, आगरा में रविवार दिनांक 29.3.98 को संपन्न अष्टावधान कार्यक्रम से आगरा के विद्वान कवि तथा साहित्यप्रेमी एवं केन्द्रीय हिन्दी संस्थान अध्यापक एवं छात्रगण अत्यन्त प्रभावित और आशुकविता कला से चमत्कृत हुए।

कम उम्र में ही कविता रचना की प्रक्रिया विशेषकर आशुकविता की रचना पर अद्भुत अधिकार श्री पद्माकर जी ने प्राप्त कर लिया है। न केवल तेलुगु साहित्य अपितु हिन्दी साहित्य के लिए भी आप गौरव हैं। अपने कृतित्व के कारण 'सरस्वती पुत्र', 'आन्ध्रशुक' आदि अनेक उपाधियों से भिन्न–भिन्न सन्दर्भों में अलंकृत किये गये हैं।

आपका अभिनन्दन करते हुए केन्द्रीय हिन्दी संस्थान, आगरा के सदस्यगण यह प्रशस्ति–पत्र समर्पित कर रहे हैं।

स्थान : आगरा
दिनांक: 29.03.1998

(रामलाल वर्मा) 29.3.98
प्रभारी
साहित्य सभा एवं प्रशिक्षण एकक

652

భారత దేశం లో తెలుగు ,హిందీ భాషలలో పాండిత్యం కలిగిన వారు గురుదేవులు మాత్రమే. గురుదేవులు కేంద్రీయ హిందీ సంస్థాన్ వారి ప్రశంసను కూడా పొందారు . పూజ్య గురుదేవులు బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గారి పాండిత్యం వర్ణించటం సామాన్యులకు చాలా కష్టం.జాతీయ పత్రికలు వారి పాండిత్యం గురించి రెండు దశాబ్దాల క్రితమే ప్రచురించాయి.

